# ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం





టేకులపల్లి: మాట్లాడుతున్న హరిప్రియనాయక్, టేకులపల్లి: పూజారి వెంకట్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున హరిప్రియ, బయ్యారం మండలంలో..

టేకులపల్లి, నవంబర్ 14: ఏజెన్సీ ప్రాంతాల్లోని తండాలను పంచాయతీలుగా చేసి అనేక అభివృద్ధి పనులు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో చేశారని గిరిజనుల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని బర్లగూడెంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత బోడు గ్రామానికి చెందిన పూజారి వెంకట్ కాంగ్రెస్ నుంచి హరిప్రియనాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు. ఆయనకు గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బర్లగూడెం పంచాయితీ పరిధి మొట్లగూడెం, జంగాలపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బర్లగూడెం గ్రామ సెంటర్‌లో స్థానిక సర్పంచ్ పూన్నెం రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హరిప్రియ మాట్లాడారు. సీఎం కేసీఆర్ గిరిజనుల అభివృద్ధి కోసం తాగు, సాగునీరు, విద్యుత్, పోడు భూముల సమస్యలను పరిష్కరించారన్నారు. బద్దుతండా, తుమ్మల చెలక, కుంటాల, చుక్కలబోడు గ్రామాల్లో ఆమెకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా ఇల్లెందు రూరల్ మండలంలోని ధనియాలపాడు, మామిడిగుండాల, ఒడ్డుగూడెం పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. మామిడిగుండాలలో ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ఓ మహిళ వద్ద ఉన్న పాపకు తీసుకుని ముద్దాడి లాలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలునాయక్, నాయకులు బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, కంభంపాటి చంద్రశేఖర్‌రావు, ధారావత్ బాలాజీ, ఇస్లావత్ బాలునాయక్, దళపతి శ్రీనివాసరాజు, జాలది అప్పారావు, పూన్నెం రాంబాబు, ఈసల ఉపేందర్‌బాబు, ఆమెడ రేణుక, ఉండేటి బసవయ్య, మాలోత్ పూల్‌సింగ్, బర్మవత్ శివకృష్ణ, అనంతుల శ్రీనివాస్, ఆమెడ నాగభూషణం, కొండబత్తుల శ్యామ్, లక్కినేని రంగ, ఆంతోటి రాకేశ్, కాలే అభినయ్, కుమ్మరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఇల్లెందు రూరల్: మామిడిగుండాలలో పాపను లాలిస్తున్న హరిప్రియానాయక్

## అన్ని వర్గాల సంక్షేమం కోసం సర్కార్ కృషి

బయ్యారం నవంబర్ 14: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియానాయక్ అన్నారు. బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేశ్ ఆధ్వర్యంలో మండలంలోని సింగారం, పందిపడే, నర్సాపురం, కొత్తగుంపు, కొత్తలక్ష్మీపురం, టేకులగూడెం గ్రామాలకు చెందిన 150కాంగ్రెస్ కు చెందిన కుటుంబాలు, రామచంద్రపురం, వెంకటాపురం, లక్ష్మీపురం వార్డు సభ్యులు మాలోత్ శారద, సనప వెంకటేశ్వర్లు, సనప నరేశ్ బీఆర్ఎస్‌లో చేరారు. ఇల్లెందు మండలం ధనియాలపాడులో జరుగుతున్న ప్రచారంలో హరిప్రియ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. నాడు సాగునీరు లేక ఇబ్బంది పడ్డ తెలంగాణ రైతులు నేడు పుష్కలంగా సాగు నీరు ఉండటంతో కోట్ల టన్నుల ధాన్యం పండించి దేశానికి తెలంగాణ అన్నపూర్ణగా మారిందని తెలిపారు . తెలంగాణ అగ్రగామిగా నిలిపిన బీఆర్ఎస్ సర్కార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో గుగులోత్ సురేశ్, చింత నారాయణ పాల్గొన్నారు.

## వానరాల ఆకలి తీర్చిన ఎంపీ వద్దిరాజు



వానరాలకు అరటిపండ్లు ఇస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

లక్ష్మీదేవిపల్లి/టేకులపల్లి, నవంబర్ 14: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ అధిష్ఠానం అప్పగించిను బాధ్యతల్లో భాగంగా మంగళవారం తన కాన్వాయ్‌లో ఇల్లెందు నుంచి కొత్తగూడెం వెళ్తున్నారు. మార్గమధ్యంలోని టేకులపల్లి మండలం తొమ్మిదో మైలు తండాలో రోడ్లు పక్కన ఆయన పదుల సంఖ్యలో వానరాలను చూశారు. అవి ఆకలితో నకనకలాడుతున్నాయని గుర్తించి కాన్వాయ్‌ని ఆపారు. ఎంపీ, ఆయన సిబ్బంది కారు దిగి వచ్చి వాహనాల్లో ఉంచిన పండ్లను వానరాలకు అందించారు. తిరిగి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## బీఆర్ఎస్‌లో 80 కాంగ్రెస్ కుటుంబాలు చేరిక



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దిండిగాల

ఇల్లెందు, నవంబర్ 14: పట్టణంలోని 19వ వార్డుకు చెందిన 80 కాంగ్రెస్ కుటుంబాలు, స్థానిక యువకులు మక్బూల్, విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాసరెడ్డి సమక్షంలో చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. పట్టణంలో వందల కోట్లతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కోక్కు నాగేశ్వరరావు, మనోహర్ తివారి, లాల్‌సింగ్, సైదులు, రాజశేఖర్, రమేశ్, సలీం, సురేశ్, శివాజీ, షమీం, సల్మా, శోభ, ఫరిదా, గోరిబీ, పద్మ, బాలమ్మ, ఉమా, పుష్ప తదితరులున్నారు.

## నేడు ఇల్లెందులో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

ఇల్లెందు, నవంబర్ 14: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ బుధవారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ఇల్లెందులో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటి పరిధిలోని 12, 13, 14, 15, 16వ, వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తారన్నారు. 60 ఏండ్ల కలైన బస్‌డిపోను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పట్టణంలో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, వీధివ్యాపారులకు దుకాణాల సముదాయాలు, షాపింగ్ కాంప్లెక్స్, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రచారంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# స్టోరేజ్ పవర్ ప్లాంట్‌తో ఇల్లెందు ఏరియాకు మనుగడ

### సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణ

టేకులపల్లి, నవంబర్ 14: పంప్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటుతో ఇల్లెందు ఏరియాకు పూర్వవైభవం వస్తుందని సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం డీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఏరియాలోని జేకే 5 ఉపరితల గనిలో ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా మనుగడకు పంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఎంతో దోహదపడుతుందన్నారు. సహజ వనరులను వినియోగించి విద్యుత్తు ఉత్పత్తి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సోలార్ జీఎం జానకీరామ్, సర్వే జీఎం పీఎస్‌కే రవి, ఏజీఎం కుమార్, ఇంజినీర్ నర్సింహారాజు, ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ అధికార అంజిరెడ్డి, అధికారులు బాలాజీనాయుడు, శేఖర్‌బాబు, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌రావు, వీరునాయక్, శివకుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.



స్థల మ్యాప్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ

# చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎన్నికల అబ్జర్వర్

టేకులపల్లి, నవంబర్ 14: మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధి బొమ్మనపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను ఇల్లెందు, పినపాక నియోజకవర్గాల ఎన్నికల సంఘం అబ్జర్వర్ స్వపన్ సర్కార్ ఐపీఎస్ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అధికారులకు చెక్ పోస్ట్ వద్ద అధికారులు, సిబ్బందికి సూచనాలు చేశారు. కార్యక్రమంలో టేకులపల్లి సీఐ ఇందసేనారెడ్డి, ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి, ఏఈ స్వాతి తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న స్వపన్ సర్కార్

## మధుమేహాన్ని నివారించేందుకు నడక అలవాటు చేసుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పోలారపు పద్మ

ఇల్లెందు రూరల్, నవంబర్ 14: మధుమేహం ప్రపంచ రుగ్మతలలో అతి ముఖ్యమైందని, దీనిని నివారించేందుకు నడకను అలవాటు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలారపు పద్మ అన్నారు. మంగళవారం ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధుమేహం వల్ల అంధత్వం, మూత్రపిండాలు దెబ్బతినడం, గుండెజబ్బులు, తదితర దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రతీరోజు నడకను అలవాటు చేసుకుంటే రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామన్నారు. నిరంతర ఒత్తిడి లేని జీవనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు చెంచురత్నయ్య, బిందుశ్రీ, ఇంద్రాణి, కిరణ్‌కుమార్, సీహెచ్ రమేశ్, జీ శేఖర్, సరిత, రాజు, సురేందర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతాం

### సర్పంచ్‌లు సక్కుబాయి, అమర్‌సింగ్

పాల్వంచ, నవంబర్ 14: పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి పంచాయతీలో జలగం వెంకటరావుకు సర్పంచులు మద్దతు తెలిపినట్లు సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై మంగళవారం సోములగూడెం సర్పంచ్ ముక్తి సక్కుబాయి, బిక్కుతండా సర్పంచ్ భూక్యా అమర్సింగ్ స్పందించారు. మంగళవారం వనమా వెంకటేశ్వరరావును ఆయన నివాసంలో కలిసి తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని చెప్పారు. వనమాతోటే మా పయనం, ఆయన గెలుపు కోసం కృషిచేస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావుకు మద్దతు ఇవ్వడం లేదని స్పష్టంచేశారు. కార్యక్రమంలో కిలారు నాగేశ్వరరావు, జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, సొసైటీ చైర్మన్ కాంపెల్లి కనకేశ్, కనగాల బాలకృష్ణ, పాండురంగాపురం సర్పంచ్ జగదీశ్, లక్ష్మీదేవిపల్లి ఉపసర్పంచ్ శేఖర్ పాల్గొన్నారు.



సర్పంచ్‌లతో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు